LVPEI
So that all may see

# వార్తలు @ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఏప్రిల్ 2018

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



మార్చి 6వ తేదీన ఎల్విపిఇఐ, ధన్ ఫౌండేషన్ మరియు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్త ఆధ్వర్యంలో అందరికీ ఆరోగ్య సంరక్షను అందుబాటులో తీసుకురావడమనే అంశంపై మొట్టమొదటి మేధో సమావేశాన్ని ఎల్విపిఇఐ నిర్వహించింది. ప్రాథమిక మరియు ద్వితీయశ్రేణి స్థాయిలలో దృఢంగా ఉన్న, లాభాపేక్షలేని ఆరోగ్య సంరక్షణ ప్రత్యామ్నాయ నమూనాను రూపొందించడానికి చేసిన ఒక ప్రయత్నమే ఈ సమావేశం. ఇందులో సేవా, ఫెర్నాండెజ్ హాస్పిటల్, నానో హెల్త్ సక్షం మరియు అమేయా లైఫ్ వంటి సంస్థలతో సహా దాదాపు పది సంస్థలనుంచి డాక్టర్లు మరియు సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు.




మార్చి 11వ తేదీన జరిగిన యూవిఐటిస్ అన్కోడెడ్ యాంటీరియర్ యూవిఐటిస్, కనెక్టివ్ టిష్యూ వ్యాధులు, పోస్టీరియర్ మరియు ఇన్ఫెక్షస్ యూవిఐటిస్‌లో ఇమేజింగ్ అంశాలపై కేస్ ఆధారిత చర్చలపై దృష్టి సారించింది. ఇందులో దాదాపు 150మంది మరియు వెబినార్‌లో 25కు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎల్విపిఇఐ మరియు దేశమంతటినుంచి వచ్చిన ఫాకల్టీతోపాటు నిమ్స్‌లో రుమటాలజీ విభాగాధిపతి డా లీసా రాజశేఖర్ కూడా ఉన్నారు.



గ్లకోమా ఇంటరాక్టివ్ వర్క్‌షాప్ మార్చి 17వ తేదీన నిర్వహించబడింది. ఆప్టిక్ డిస్కుల వాడకం 3–డి పరిశీలన, విడియో ఆధారిత చర్చలు మరియు శస్త్రచికిత్సా ప్రక్రియలలో ప్రయోగాత్మక వెట్‌లాబ్ ట్రాబెక్యులెక్టొమీ శిక్షణ ఈ వర్క్‌షాప్‌లో భాగం. గ్లకోమా శస్త్రచికిత్సలో సమస్యల నివారణ మరియు నిర్వహణపై "ఓపెన్ హౌజ్" ఇందులోని ముఖ్య ఆకర్షణ.



టెక్ మహీంద్ర ఫౌండేషన్ మద్దతుతో ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ మార్చి 24వ తేదీన నిర్వహించిన "వర్క్ షాప్ ఆన్ అసిస్టివ్ టెక్నాలజీ ఫర్ విజువల్లీ ఇంపెయిర్డ్"లో 52 మంది పాల్గొని ప్రయోజనం పొందారు.



విశాఖపట్టణం ప్రాంగణంలో మార్చి 25వ తేదీన నిర్వహించిన "లుకింగ్ బియాండ్ ది ఐ – VI" కంటి వ్యాధులలో రోగనిర్ధారణ మరియు నిర్వహణ అంశాలపై కేంద్రీకరించింది. ఇందులో 87మంది ప్రతినిధులు మరియు 22 మంది ఆన్‌లైన్లో పాల్గొన్నారు.

ప్రతిస్పందన:

"రోజంతా వెబినార్‌కు అతుక్కుపోయాను! టీమ్ నుంచి మంచి ప్రదర్శన! యాంట్ మరియు పోస్ట్ సెగ్మెంట్ సంబంధిత చర్చలతోకూడిన ఎస్‌ఎల్‌ఈ (సిస్టెమిక్ లూపస్ ఎరిథెమాటోటస్) చర్చ బెస్ట్! సంబంధిత స్పెషాలిటీ కన్సల్టెంట్లు, ముఖ్యంగా రుమటాలజిస్ట్ మంచి సమాచారాన్ని ఇచ్చారు. బాగా చేస్తున్నారు!" – డా ఎం పి వీణాశ్రీ, వీణాశ్రీ ధన్వంతరి ఐ కేర్, చెన్నై

"అతిథి ఫాకల్టీ ఆహ్వానానికి ధన్యవాదాలు. ఎల్విపిఇఐతో సంబంధం ఎప్పుడూ ఎంతో ఆనందదాయకం! చక్కని సమన్వయం, అద్భుతమైన అంశాలు." – డా రాకేష్ గొడవర్తి, ఈఎన్‌టి నిపుణులు, పినాకిల్ హాస్పిటల్స్, విశాఖపట్టణం

బ్రియన్ హోల్డెన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆప్టోమెట్రీ & విజన్ సైన్సెస్ పారామెడికల్ ఆఫ్తాల్మిక్ ఆఫీసర్స్ (పిఎంఎంవోలు)కు రిఫ్రాక్షన్ ప్రక్రియలపై ఒక రిఫ్రెషర్ కోర్సు నిర్వహించారు. ఇది నేత్రవైద్య సిబ్బంది కంటిపరీక్షా నైపుణ్యాలను అభివృద్ధిపరచడానికి తెలంగాణా ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం.

## ప్రారంభోత్సవాలు




18వ ద్వితీయ శ్రేణి కేంద్రం బిజయానంద పట్నాయక్ ఐ సెంటర్ ఒడిషా కియోంఝర్‌లోని పబిత్రదిహాలో మార్చి 1వ తేదీన ఒడిషా రాష్ట్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖామంత్రి శ్రీ ప్రతాప్ జేనాచే ప్రారంభించబడింది. ముఖ్య అతిథి పాఠశాల & సామూహిక విద్యాశాఖామంత్రి శ్రీ బద్రి నారాయణ్ పాత్ర; గౌరవ అతిథులు పార్లమెంటు సభ్యులు శ్రీమతి శకుంతల లగూరి; విధానసభ సభ్యులు శ్రీ అభిరాం నాయక్ మరియు కెందూఝర్ జిల్లా ప్లానింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ హృషికేష్ నాయక్. కేంద్రానికి స్థలాన్ని కీర్తిశేషులు డా బిజయానంద పట్నాయక్ మరియు వారి పత్ని డా రాజిందర్ కల్పి పట్నాయక్ బహూకరించారు. కేంద్ర నిర్మాణానికి మద్దతును కంబాట్ బ్లైండ్నెస్ ఇంటర్నేషనల్ (యూఎస్ఎ) అందించగా, పరికరాలు యూఎస్ఏకు చెందిన జాక్ డెలాస్ టైలర్ ఛారిటబుల్ ట్రస్ట్ వితరణ ద్వారా సమకూర్చబడింది.

## గౌరవాలు & పురస్కారాలు

డా ఆషిక్ మొహమ్మద్

- యువ పూర్వ విద్యార్థి వర్గంలో యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (యూఎన్ఎస్‌డబ్ల్యూ) 2018 సంవత్సర పూర్వ విద్యార్థి పురస్కారానికి ఎంపికయ్యారు.
- హైదరాబాద్‌లో మార్చి 26–29 తేదీలలో జరిగిన యూరోపియన్ మోలెక్యులర్ బయాలజీ ఆర్గనైజేషన్ (ఈఎంబివో) రిసెర్చ్ లీడర్‌షిప్ కోర్సులో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ కోర్సును జర్మనీకి చెందిన జిఎఫ్ఎల్‌డబ్ల్యూ, సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ అందించగా, వెల్కం ట్రస్ట్/డిబిటి ఇండియా అలియాన్స్ మరియు ఈఎంబివోలచే సులభతరం చేయబడినది.

సద్గురు నేత్ర చికిత్సాలయ (సద్గురు ఐ హాస్పిటల్) స్వర్ణోత్సవాలలో మార్చి 9వ తేదీన డా గుళ్ళపల్లి ఎన్ రావుకు సద్గురు మానవతా పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు.

డా తారాప్రసాద్ దాస్ రెండు ఉపన్యాసాలను వెలువరించారు.

- న్యూఢిల్లీలోని డా రాజేంద్రప్రసాద్ సెంటర్ ఫర్ ఆఫ్తాల్మిక్ సైన్సెస్‌లో ఎల్ పి అగర్వాల్ ఉపన్యాసం; మార్చి 11
- బంగ్లాదేశ్, ఢాకాలోని ఆప్తల్మాలజికల్ సొసైటీ ఆఫ్ బంగ్లాదేశ్‌లో అలీం చౌధరి స్మారకోపన్యాసం; మార్చి 14

డా ఎస్ శివాజీకి మైక్రోబియల్ టాక్సానమీలో ఆయన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వ పర్యావరణ, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ 2017 సంవత్సర ఈ కె జానకి అమ్మాళ్ జాతీయ పురస్కారం ఇచ్చి సత్కరించింది. ఎడవలెత్ కక్కట్ జానకీ అమ్మాళ్ ఒక మార్గదర్శక వృక్షశాస్త్రవేత్త మరియు సైటోజెనెటిసిస్ట్.

సిడ్నీలో మార్చి 10వ తేదీన డా రమేష్ కేకున్నయకు ఆస్ట్రేలియన్ & న్యూజిలాండ్ స్ట్రాబిస్మస్ సొసైటీ (ఎఎన్‌జెడ్ఎస్ఎస్ 2018); రాయల్ ఆస్ట్రేలియన్ &న్యూజిలాండ్ కాలేజ్ ఆఫ్ ఆప్తల్మాలజిస్ట్స్ (ఆర్ఎఎన్‌జెడ్‌సివో)చే విలియం గిల్లీస్ లెక్చర్ 2018 ప్రదానం చేయబడింది.

డా శుభ్రబ్రత చక్రబర్తి రాయల్ కాలేజ్ ఆఫ్ ఆప్తల్మాలజీలోని ఇంటర్నేషనల్ గ్లకోమా అసోసియేషన్ (ఐజిఎ) అవార్డ్ కమిటీకి అందిన దరఖాస్తులను సమీక్షించే బృందంలో ఒక సభ్యుడిగా ఆహ్వానించబడ్డారు.

శంకర నేత్రాలయలోని ఎలైట్ స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీచే ఫిబ్రవరి 24–25 తేదీలలో నిర్వహించబడిన 17వ డా ఈ వైథిలింగం స్మారక వైజ్ఞానిక సదస్సులో:

- డా పవన్ వెర్కిచర్ల – సాధారణ విభాగంలో ఉత్తమ వైజ్ఞానిక పేపర్ ప్రెజెంటేషన్
- రోహిత్ ధకల్ – సాధారణ విభాగంలో ఉత్తమ వైజ్ఞానిక పోస్టర్ ప్రెజెంటేషన్
- వై సాయి శశాంక్ – సామాజిక బాధ్యతా విభాగంలో ఉత్తమ పోస్టర్
- అశ్విని ఉన్నికృష్ణన్ – విద్యార్థి విభాగంలో ఉత్తమ వైజ్ఞానిక పేపర్ ప్రెజెంటేషన్

నాణ్యత, సమర్ధవంతమైన సేవలు, ఉపయోక్తల ప్రతిస్పందన మరియు వినియోగాలకి బజాజ్ సర్వీస్ ఎక్సలెన్స్ పురస్కారాన్ని ఎల్విపిఇఐ మార్చి 15వ తేదీన అందుకున్నది.

**#170** ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా పిలేరు విజన్ సెంటర్, రేబన్ సన్ ఆప్టిక్స్ ఇండియా ప్రై లిమిటెడ్ మద్దతుతో మార్చి 1వ తేదీన ప్రారంభించబడింది. సమావేశంలో పాల్గొన్నవారిలో వ్యాపారవేత్త మరియు భూస్వామి శ్రీ కె సుందర రాజుల చెట్టి; సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె వేణుగోపాల్; మరియు పిలేరు సర్పంచ్ శ్రీ ఎ ఎస్ హుమాయూన్ ఉన్నారు.





**#171** శివం విజన్ సెంటర్ మార్చి 31వ తేదీన తెలంగాణా రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ప్రారంభించబడింది. కేంద్రానికి మద్దతును శ్రీమతి హెన్నా మరియు శ్రీ అరుణ్ శర్మ అందించారు. కేంద్రాన్ని ఆర్ ఆర్ జిల్లా ఎంఎల్‌సి శ్రీ పట్నం నరేందర్ రెడ్డి; షాబాద్ ఎంఆర్వో శ్రీ శ్రీనివాసరెడ్డి; షాబాద్ సర్పంచ్ శ్రీ వెంకటయ్య; షాబాద్ జెడ్‌పిటిసి శ్రీమతి లక్ష్మి రాజేందర్; షాబాద్ ఎంపిపి శ్రీమతి జ్యోతి రవికుమార్ ప్రారంభించారు. శ్రీ & శ్రీమతి అరుణ్ శర్మ స్నేహితులు మరియు కుటుంబం, స్థానిక పరిపాలనాధికారులు మరియు స్థానిక సమాజ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రం రంగారెడ్డి జిల్లా కొత్తూరులోని ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రం నాట్కో ఐ సెంటర్‌తో అనుసంధించబడింది.

## కార్యక్రమాలు, వార్తలు, అతిథులు

ఫిబ్రవరి 26వ తేదీన విశాఖపట్టణంలో జరిగిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ 2018లో రాష్ట్ర రాజధానిలో నేత్ర ఆరోగ్య సౌకర్యాలకు మద్దతునివ్వడానికి ఆంధ్రప్రదేశ్ కాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపిసిఆర్‌డిఎ)తో ఎల్విపిఇఐ ఒక ఒప్పందంపై సంతకం చేసింది. ఒప్పందంపై ఏపిసిఆర్‌డిఎ కమీషనర్ డా శ్రీధర్ చెరుకూరి మరియు ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ వైస్-చైర్ శ్రీ రామం ఆత్మకూరి సంతకాలు చేసారు.



గ్లకోమా అవగాహనా వారాన్ని ఎల్విపిఇఐ వ్యవస్థ అంతటా మార్చి 11-17 తేదీలలో జరుపుకున్నారు. నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలు. అవగాహనా నడకలు, అవగాహనా ప్రసంగాలు, కంటిపరీక్షా కార్యక్రమాలు, రోగి విద్యా ఫోరంలు మరియు శిక్షణా కార్యక్రమాలు.


భుబనేశ్వర్


హైదరాబాద్



విశాఖపట్టణం


విజయవాడ

### గ్రామీణ నేత్ర సంరక్షణా వ్యవస్థ










శ్రీమతి శృతి శివరామన్, జీరియాట్రిక్ సైకాలజిస్ట్, కోర్ మేనేజర్, నైటింగేల్స్ కేర్ ఫర్ ఏజింగ్ అండ్ అల్జేమియర్స్, బెంగళూరు; అతిథి ఉపన్యాసం: 'ఫిల్లింగ్ ది ట్రీట్మెంట్ గాప్ ఫర్ డిమెన్షియా'; 14 మార్చి



డా సోమశిలా ముర్తి లైబీరియా మోన్రోవియాలోని జాన్ ఎఫ్ కెన్నెడీ మెమోరియల్ మెడికల్ సెంటర్లో మార్చి 27వ తేదీన నాలుగు కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేసారు. శస్త్రచికిత్సలకై కార్నియాలను ప్రపంచవ్యాప్తంగా కార్నియాల సేకరణ మరియు పంపిణీ సంబంధిత అంతర్జాతీయ సంస్థ, అమెరికా సియాటెల్‌కు చెందిన సైట్ లైఫ్ అందజేసింది. మోన్రోవియాలోని కేంద్రంలో నాణ్యమైన నేత్ర సంరక్షణను అందించడానికి ఎల్విపిఇఐ కొనసాగుతున్న లక్ష్యంలో ఇది భాగం. 2018 మార్చి నెలలో 250 ఉచిత రోగులతో సహా 752 ఔట్ పేషంట్లకు చికిత్సనందించారు, 76 శస్త్రచికిత్సలు చేసారు.

## వార్షికోత్సవాలు

26వ వార్షికోత్సవం – రాంనగర్ విజన్ సెంటర్, హైదరాబాద్; 2వ వార్షికోత్సవం – సుజాతానగర్ విజన్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా; 14వ వార్షికోత్సవం – అచ్చంపేట విజన్ సెంటర్, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణా; 1 మార్చి

7వ వార్షికోత్సవం – అశ్వపురం విజన్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా; 2వ వార్షికోత్సవం – చేబ్రోలు విజన్ సెంటర్, గుంటూరు జిల్లా, ఏపి; 2 మార్చి

7వ వార్షికోత్సవం – దమ్మపేట విజన్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా; 3 మార్చి

11వ వార్షికోత్సవం – పెదనందిపాడు విజన్ సెంటర్, గుంటూరు జిల్లా, ఏపి; 7 మార్చి

6వ వార్షికోత్సవం – అమర్తలూరు & భట్టిప్రోలు విజన్ సెంటర్లు, గుంటూరు జిల్లా, ఏపి; 9 మార్చి

11వ వార్షికోత్సవం – మదనపల్లె ఐ సెంటర్, చిత్తూరు జిల్లా, ఏపి (ద్వితీయ శ్రేణి కేంద్రం) మరియు 5వ వార్షికోత్సవం – కుంబం విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఏపి; 11 మార్చి

1వ వార్షికోత్సవం – అల్లూరు & వెంకటగిరి విజన్ సెంటర్లు, నెల్లూరు జిల్లా, ఏపి; 13 మార్చి



10వ వార్షికోత్సవం – కురిచేడు విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఏపి; 17 మార్చి

10వ వార్షికోత్సవం – పొదిలి విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఏపి; 18 మార్చి

3వ వార్షికోత్సవం – ఆనందపురం విజన్ సెంటర్, విశాఖపట్టణం జిల్లా, ఏపి; 22 మార్చి

11వ వార్షికోత్సవం – వేటపాలెం విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఏపి; 25 మార్చి

9వ వార్షికోత్సవం – కొండాపి విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఏపి; 27 మార్చి

3వ వార్షికోత్సవం – పొదలకూరు విజన్ సెంటర్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఏపి; 29 మార్చి

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org